
నిజం మా నైజం...!
RNI NO:TELTEL/2022/81794
# వాస్తవ తెలంగాణ
VASTHAVA TELANGANA DAILY
తెలుగు దినపత్రిక
PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH
www.vasthavatelangana.com
ఎడిటర్ : చింతల రామకృష్ణ సంపుటి: 11 సంచిక: 440 శనివారం, 10 ఆగస్టు 2024 పేజీలు - 6 వెల : 3/-

C2 వాస్తవ తెలంగాణ తెలుగు దినపత్రిక
మీ ప్రాంతంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టాలని ఉందా...
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా...
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన వాస్తవ తెలంగాణ
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న వాస్తవ తెలంగాణ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు మండలాల వారిగా, నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా విలేఖరులు, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ (పురుషులు లేదా స్త్రీ) కావలెను.
call:8499902850
www.vasthavatelangana.com
vasthavatelangana@gmail.com
అనుభవం ఉన్న వారికి ప్రాముఖ్యత

## విశాఖ ముఖ్యనేతలతో సీఎం చంద్రబాబు కీలక సమావేశం



**వాస్తవ తెలంగాణ** న్యూస్ : విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికను సీరియస్‌గా తీసుకున్న %ఱఖా%.. బలమైన అభ్యర్థిని బరిలో దింపేందుకు పక్కాగా లెక్కలు వేస్తోంది. మధ్యాహ్నం విశాఖ ముఖ్యనేతలతో చంద్రబాబు సమావేశం కానున్నారు. ఇప్పటికే %జూ% అభ్యర్థిగా బొత్స పేరు ఖరారైంది. ఆయనకు పోటీగా గండి బాబ్జి లేదా పీలా గోవింద్‌ను నిలబెట్టాలనే ప్రతిపాదనలు వచ్చాయి. వెలమ లేదా కాపు సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థిని బరిలోకి దింపాలని.. ఆ ఈక్వేషన్ కలిసొస్తుందనే చర్చ పార్టీలో జరుగుతోంది. వెలమ వర్గం నుంచి గండి బాబ్జీ ఉన్నారు. గవర సామాజిక వర్గం నుంచి పీలా గోవింద్ కూడా ఇప్పుడు రేసులో ఉన్నారు. వీరిద్దరిలో ఎవరి పేరు ఫైనల్ అవుతుంది.. విశాఖ నేతలు అధినేతకు ఏం చెప్పబోతున్నారు అనేదానిపై సాయంత్రానికి క్లారిటీ రానుంది. ఇవాళే అభ్యర్థిని ఫైనల్ చేయబోతున్నారు. ఉమ్మడి విశాఖ స్థానిక సంస్థల్లో %జూ%కే మెజార్టీ ఉన్నా.. అసెంబ్లీ ఎన్నికల తర్వాత సమీకరణాలు మారిపోయాయి. ప్రజాప్రతినిధుల్లో చాలా మంది కూటమివైపు చూస్తున్నారు. ఇటీవలే %+ఎవీజ% స్టాండింగ్ కౌన్సిల్‌లో కూటమి విజయం సాధించింది. పార్టీ మారకపోయినా కొందరు క్రాస్ ఓటింగ్ చేసి మరీ అటుపక్క ఓటు వేశారు. ఇప్పుడు స్థానిక సంస్థల ఎమ్మెల్సీల్లోనూ ఇదే రిపీట్ అవుతుందని %ఱఖా% అంచనా వేస్తోంది. ఇప్పటికే ఏజెన్సీ ప్రాంతంలోని %వీూజ%లు, %గూజ%లతో చర్చలు కూడా జరిగాయి. క్యాంప్ రాజకీయం మొదలుకాకపోయినా.. మెజార్టీ ఓట్లు తమకు పడేలా చూసుకునేందుకు తెలుగుదేశం కూటమి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అభ్యర్థి గండి బాబ్జినా లేదంటే పీలా గోవిందా అనేది తేలితే.. స్థానిక సమరం మరింత రసకందాయంగా జరిగేలా కనిపిస్తోంది.

## యూఎస్‌లో వరసగా కంపెనీ ప్రతినిధులతో చర్చలు



**వాస్తవ తెలంగాణ** న్యూస్ : తెలంగాణలో పెట్టుబడులే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన సక్సెస్‌ఫుల్‌గా కొనసాగుతోంది. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం పది కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. సీఎం రేవంత్ అమెరికా పర్యటన ద్వారా వచ్చే పెట్టుబడులతో..రాష్ట్ర ఇమేజ్ రెట్టింపు అవుతుందని అధికారులు ప్రకటించారు. ఆగస్ట్ 3వ తేదీ నుండి అమెరికా పర్యటన చేపట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం పెద్ద మొత్తంలో పెట్టుబడులు తీసుకరావడమే లక్ష్యంగా సాగుతోంది. మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో కలిసి సీఎం రేవంత్, అమెరికాలో వివిధ కంపనీలతో %మీాఖ% కుదుర్చుకున్నారు. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి పర్యటనపై విపక్ష పార్టీ బీఆర్ఎస్ తప్పుబడుతోంది. ఇదంతా కేవలం తమ కుటుంబం కోసం ఒప్పందాలు చేసుకోవడానికి అమెరికా పర్యటన చేస్తున్నారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. అమెరికా రిటర్న్ చేపట్టిన రేవంత్ రెడ్డి ఆగస్ట్ 13 వరకు అమెరికా పర్యటన కొనసాగనుంది. అమెరికా పర్యటన విజయవంతంగా కొనసాగుతుందని ప్రభుత్వం నుండి మంత్రులు అదే విధంగా పార్టీ పెద్దలు పదేపదే చెబుతున్నారు. ఈనెల మూడు నుండి అమెరికా పర్యటన చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు శ్రీధర్ బాబు,కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఇప్పటివరకు పది కంపెనీల తో 16 ఒప్పందాలు జరిగాయని అధికారులు ప్రకటించారు. దీంతో పాటు కాగ్నిజెంట్ అనే అతి పెద్ద క్యాంపస్ హైదరాబాద్ లో ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూస్తోంది. ఇదే జరిగితే రాష్ట్రానికి 15 వేల ఉద్యోగ ఉపాధి దొరికే అవకాశం ఉంది. తెలంగాణ స్టార్ట్ అప్ కంపెనీల్లో పెట్టుబడి పెట్టాలని వాల్చర్ కూలింగ్ సంస్థ భావిస్తోంది. అదేవిధంగా ఆర్సీయం సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. దీనిద్వారా 500 ఉద్యోగాలు లభిస్తాయి. మరొవైపు స్వచ్ఛ బయోటెక్ సంస్థ వెయ్యి కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ప్రకటించింది, దీంతో స్వచ్ఛందంగా ఐదు వందల ఉద్యోగాలు రానున్నాయి. మరో సంస్థ అర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, ఎచ్‌సీఎల్ లాంటి సంస్థలు రాష్ట్రానికి రానున్నాయి. ఒకవైపు బీఆర్ఎస్ పార్టీ ఎన్ని విమర్శలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నామని, తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు పోతున్నామని కుండబద్దలు కొట్టి చెబుతోంది కాంగ్రెస్, ఈ నేపథ్యంలోనే రాష్ట్రానికి రానున్న పెట్టుబడులు నిజమైతే తెలంగాణ మరింత అభివృద్ధి చెందడంతోపాటు పెద్ద మొత్తంలో కూడా ఉద్యోగం అవకాశాలు వచ్చే అవకాశం ఉంది. ఇక తాజాగా దిగ్గజ ఫార్మా కంపెనీ ఈఏంజిఈఎన్ ను సందర్శించారు సీఎం రేవంత్ బృందం. హైదరాబాద్‌లో కొత్త సైట్‌ను ప్రారంభించేందుకు ఈఏంజిఈఎన్ స-ంముఖత వ్యక్తం చేసినట్టు చెబుతున్నారు. హైటెక్ సిటీలో ఈఏంజిఈఎన్ ఇండియా కంపెనీని ఏర్పాటు చేయనున్నారు. దీంతో 3వేల మందికి ఉపాధి లభించనుంది. అమెరికా పర్యటనలో భాగంగా రేవంత్ రెడ్డి గూగుల్ ప్రతినిధులతో భేటీ కానున్నారు. తెలంగాణలో గూగుల్ పెట్టుబడులకు సంబంధించి ఆ సంస్థ ప్రతినిధులతో చర్చించనున్నారు. తర్వాత స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలోని బయోడిజైన్ సెంటర్ కు వెళతారు. ఆ తర్వాత ప్రవాస భారతీయులతో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఉంటుంది.

## ఈ జిల్లాలకు వర్ష సూచన.. ఎల్లో అలెర్ట్ జారీ



తెలంగాణ పలు జిల్లాల్లో శుక్రవారం నుంచి ఆదివారం వరకు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. జారండ్, పరిసర ప్రాంతాలను ఆనుకొని ఉత్తర ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌మీదుగా ఉన్న ఉపరితల ఆవర్తనం ప్రస్తుతం పశ్చిమ జారండ్ పరిసర ప్రాంతాల్లో సగటు సముద్రమట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి.. ఎత్తుకు వెళ్లే కొద్దీ నైరుతి దిశగా వంగి ఉందని తెలిపింది. అలాగే, సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వద్ద ఉత్తర-దక్షిణ ద్రోణి రాయలసీమ నుంచి ఇంటీరియర్ తమిళనాడు గుండా కొమోరిన్ ప్రాంతం వరకు ఉందని పేర్కొంది. ఇక శుక్రవారం రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. అలాగే, శనివారం నుంచి ఆదివారం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే సూచనలున్నాయని పేర్కొంది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిశాయి. మంచిర్యాల, జయశంకర్, మహబూబాబాద్, ములుగు, సిద్దిపేటతో పాటు పలు జిల్లాలు, హైదరాబాద్ నగర పరిధిలోని పలుచోట్ల వర్షాపాతం నమోదైంది.

## ముగిసిన పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు



### ఉభయసభలు నిరవధిక వాయిదా

పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిశాయి. ఉభయసభలు నిరవధికంగా వాయిదా పడ్డాయి ఇక ఈ సమావేశాల్లో పలు కీలక అంశాలు చర్చకు వచ్చాయి. ముఖ్యంగా నీట్ లీకేజీ వ్యవహారం, రైల్వే భద్రత తదితర అంశాలు ఉభయ సభలను కుదిపేశాయి. పార్లమెంట్ సమావేశాలు గత నెల 22 నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. తొలి రోజు 2023-24 ఆర్థికసర్వేను ఆర్థిక మంత్రి లోక్ సభలో ప్రవేశపెట్టారు. 'భౌగోళిక రాజకీయ సవాళ్లను ఎదుర్కొంటూ భారత ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు పటిష్టంగా ఉంది' అని ఈ ఆర్థిక సర్వేలో పేర్కొన్నారు. ఆ తర్వాత 23వ తేదీన 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన పూర్తిస్థాయి బడ్జెట్‌ను ఎన్డీయే కూటమి ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్‌పై ఉభయ సభల్లో వాడీవేడిగా చర్చ కొనసాగింది. చర్చ అనంతరం కేంద్ర బడ్జెట్‌కు సభ ఆమోదం తెలిపింది. ఇక ఈ సమావేశాలు ఆగస్టు 12వ తేదీ వరకూ కొనసాగుతాయని ప్రభుత్వం ముందే ప్రకటించినప్పటికీ ఉభయ సభలు ముందుగానే నిరవధికంగా వాయిదా పడ్డాయి.

## తెలంగాణ సీపీగెట్ ఫలితాలు




**వాస్తవ తెలంగాణ** న్యూస్ : తెలంగాణ సీపీగెట్ ఫలితాలను ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్ లింబ్రాది విడుదల చేశారు. విశ్వవిద్యాలయాల్లో పోస్టు గ్రాడ్యుయేషన్ ప్రవేశాలకు సంబంధించిన రాత పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ విధానంలో జూలై 6 నుంచి 16 వరకు నిర్వహించిన విషయం తెలిసిందే. నాలుగు, ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశానికి పరీక్షలు జరిగాయి. 45 కోర్సులకు మొత్తం 73,342 మంది విద్యార్థులు దరఖాస్తు చేశారు. ఇందులో 64,765 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఇందులో 61,246 మంది విద్యార్థులు అర్హత సాధించగా. 96.55శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఆయా విద్యార్థులకు రాష్ట్రంలోని ఉస్మానియా, కాకతీయ, తెలంగాణ, పాలమూరు, మహాత్మాగాంధీ, శాతవాహన, తెలంగాణ మహిళా యూనివర్సిటీతో పాటు జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటీల్లో పీజీ కోర్సులు ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంకామ్, ఎంఎస్‌ఐసీ, ఎంఈడీ, ఎంపీఈడీ, ఎంఎస్సీ బయో టెక్నాలజీతో పాటు మొత్తం 41 కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరానికి విద్యార్థులకు ప్రవేశాలు కల్పించనున్నారు.

# బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, ఆగస్టు 9 (వాస్తవ తెలంగాణ ): బోనాల పండుగ సందర్భంగా ఉప్పల్ మహంకాళి అమ్మవారి ఆలయంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మహంకాళి నరసింహ, బిఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, జట్ట కిషోర్,గడ్డం పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ భగాయత్ లేఔట్ లో అక్రమ కట్టడాలను

## కూల్చివేస్తాం : ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ జి. ఆంజనేయులు





ఉప్పల్, ఆగస్టు 9( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ భగాయత్ లేఔట్ లో అక్రమ కట్టడాలను కూల్చివేస్తామని ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ జి ఆంజనేయులు హెచ్చరించారు. శుక్రవారం జిహెచ్ఎంసి కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష సమావేశం డిప్యూటీ కమిషనర్ నిర్వహించారు. భగాయత్ లో అనుమతులు లేకుండా నిర్మాణాలు చేస్తున్న వారు విధిగా అనుమతులు తీసుకోవాలని ఆయన సూచించారు. భగాయత్ లేఔట్ లో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులను పరిశీలిస్తున్నామని కొందరికి నోటీసులు ఇప్పటికే అందజేశామని తెలిపారు. ఇటీవల వచ్చిన ఫిర్యాదుల మే-రకు మూడు అక్రమ షెడ్లను కొలిచివేసినట్లు కమిషనర్ తెలిపారు. ఉప్పల్ భగాయత్ లేఔట్ లో కొనసాగుతున్న అక్రమ కట్టడాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమస్య సమావేశంలో టౌన్ ప్లానింగ్ ఏసీపీ వెంకటరమణ, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# రేషన్ బియ్యం పట్టివేత

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట : రామన్నపేట మండలం సిరిపురం శివారులో అక్రమంగా నిలువ చేసిన 54 క్వింటాళ్ల రేషన్ బియ్యం ను విజిలెన్స్ అండ్ సివిల్ సప్లై అధికారులు శుక్రవారం పట్టుకున్నారు.గ్రామ శివారులోని వ్యవసాయ భావి వద్ద 180 తెల్ల బస్తాలలో రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు మహేందర్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేశారు . అతను పరారీలో ఉన్నాడు రేషన్ బియ్యం పట్టుకున్న వారిలో విజిలెన్స్ సిఐ గౌస్ ,సివిల్ సప్లై డిటి బాలమని ఇబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్లకు కట్టబెట్టేందుకు కేంద్రం కుట్ర మేక అశోక్ రెడ్డి

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట :వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్లకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని అలాంటి చర్య మానుకుని బడ్జెట్ లో వ్యవసాయానికి కేటాయింపులను పెంచి సవరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి అన్నారు. స్థానిక సుభాష్ సెంటర్లో రైతు సంఘం,వ్య.కా.స,సిఐటియు ఆద్వర్యంలో దేశ వ్యాపిత పిలుపులో భాగంగా కార్పోరేట్ లూటర్స్ క్విట్ ఇండియా కార్యక్రమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్దం చేసి నిరసన తెలిపి అనంతరం మాట్లాడుతూ విదేశీ కార్పోరేట్లకు 5శాతం పన్ను రాయితీ ఇస్తూ ,కార్పోరేట్లకు బడ్జేట్ ను అనుకూలంగా మార్చి దేశియ వ్యవసాయాన్ని విచ్చిన్నం చేసేందుకు మోడీ సర్కార్ చూస్తూందన్నారు. వ్యవసాయ పరిశోదనకు అమేజాన్,సిన్ జంటా,జేయర్,ఐసిఏఆర్ ఒప్పందాన్ని రద్దు చేయాలన్నారు. మూడో సారి అధికాలోకి వచ్చిన మోడీ సర్కార్ రైతులకు,వ్యవసాయ కార్మికులను,కార్మికులను మోసం చేస్తూందన్నారు.రైతు ఉద్యమం సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు.స్వామినాథన్ కమీషన్ సిఫారసు ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర కల్పించాలని అన్నారు.ఎరువుల సబ్సిడికి కెటాయించాల్సిన పద్దును కేంద్రం కోత విదించిందన్నారు.పెరిగిన బడ్జేట్ కు అనుకూలంగా నిధులు



కెటాయింపు లేదన్నారు. రైతు,కార్మికులపట్లమోడీ ప్రభుత్వ నిరంకుష వైకరి నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఆద్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసన తెలుపుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లల పెంటయ్య,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె సోములు,సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటే,రైతు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్,బోయిని ఆనంద్,గాదె నరేందర్,బల్గూరి అంజయ్య,నాగటి ఉపేందర్,యండి రషీద్,శానగొండ వెంకటేశ్వర్లు,గోగు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ మందిరంలో ఘనంగా గిరిజన సంక్షేమ దినోత్సవం

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేట మరియు గిరిజన విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రపంచ గిరిజన దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముందుగా భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు సేవాలాల్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎస్ సి ఎస్టి సెల్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సంగారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రామచంద్రనాయక్, సంగారెడ్డి డిసిఐసి మరియు తెలంగాణ యు-వజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులుడాక్టర్ కూన వేణుగోపాలకృష్ణ, ఉమెన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ భాయ్,



గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షులు జైపాల్ నాయక్, రాజేందర్ నాయక్, ఫుల్ సింగ్ నాయక్ తదితర సంఘాల నాయకులు వేదికను అలంకరించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ఐక్య రాజ్యసమితి ఆగస్టు 9వ తేదీని ప్రపంచ గిరిజన దినోత్సవం గా జరుపుకోవాలని ప్రకటించిందని గిరిజనుల భాషా వేషం సంస్కృతి సంప్రదాయాలు పరిరక్షించుట కొరకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న గిరిజనలు ఘనంగా నిర్వహించుకోవాలని అదేవిధంగా ఈ ప్రపంచ గిరిజన దినోత్సవం ను సెలవుదినగా ప్రకటించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గిరిజన యువతీ యువకులు బాగా కష్టపడి చదువుకొని అభివృద్ధి పథంలో ముందుండాలని, మూఢనమ్మకాలను నమ్మకుండా అవగాహన పెంపొందించుకోవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున విద్యార్థిని విద్యార్థులు యువకులు పాల్గొన్నారు

# ఎన్.యు.జె(ఐ) జాతీయ కార్యవర్గ సమావేశాల్లో పాల్గొన్న టి.ఎస్.జే.యు నాయకులకు ఘన సన్మానం.

ములుగు వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి శ్యామ్: బీహర్ లో జరిగిన నేషనల్ జర్నలిస్ట్ యూనియన్(ఇండియా )జాతీయ కార్యవర్గ సమావేశాలకు హాజరై తిరిగివచ్చిన తెలంగాణా స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్ జెయు) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి పావుశెట్టి శ్రీనివాస్,భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్,జిల్లా ప్రధాన కార్యదర్శి జల్దీ రమేష్ లను గురువారం స్థానిక కాకతీయ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ ఉద్యమకారుడు పైడిపల్లి రమేష్,స్థానిక జర్నలిస్ట్ లు ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల పక్షాన సమస్యలపై గలమెత్తి,జర్నలిస్ట్ డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లిన జిల్లా జర్నలిస్ట్ లను వారు అభినందించారు ఈ సందర్భంగా టీ.ఎస్.జే.యూ నేతలు మాట్లాడుతూ



జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తడుక సుధాకర్,బెల్లం తిరుపతి,బండారి రాజు,మేడ వెంకట స్వామి, కనుకుల దేవేందర్,మొకిడి చిరంజీవి,దొమ్మటి రవి,స్టాఫ్ ఫోటో గ్రాఫర్ లు పి.మధుసూదన్,బండ మోహన్,కాటారం రిపోర్టు అరిగేల జనార్దన్,సుధాకర్,ఇంతియాజ్,దివ్యంగుల స్టేట్ జనరల్ సెక్రటరి కొయ్యడ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాలలో పాల్గొన్న రాగిడి లక్ష్మారెడ్డి





ఉప్పల్, ఆగస్టు 9 ( వాస్తవ తెలంగాణ ):ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ డివిజన్లో మహంకాళి అమ్మవారి బోనాల సందర్భంగా పలారం బండి ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం నిర్వహించిన ఫలారం బండి పూజ కార్యక్రమంలో రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొని అమ్మ వారి ఆశీర్వాదంతో పాటు తీర్థ ప్రసాదాలు అందించి వారు రాగిడి లక్ష్మారెడ్డి ని ఘనంగా శాలువాతో సత్కరించారు.బి ఆర్ఎస్ నాయకులు అరటికాయల భాస్కర్ , వేముల సంతోష్ , పిల్లి నాగరాజు, అన్య బాలకృష్ణ , వారి మిత్ర బృందం నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు.

# ఉత్తమ జర్నలిస్ట్ గా సేవారత్న అవార్డు అందుకున్న గుర్రాల నాగరాజు




వాస్తవ తెలంగాణ ప్రతినిధి భువనగిరి :యాదాద్రి భువనగిరి జిల్లాలో గత కొన్ని సంవత్సరాలుగా మీడియా వృత్తిలో జర్నలిస్ట్ గా కొనసాగుతూ పలు ప్రింట్, అండ్ ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా సంస్థల్లో పని చేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజల సమస్యలపై పలు ప్రత్యేక కథనాలు రాస్తూ , సామాజికంగా, రాజకీయంగా ప్రజలను, యువతని చైతన్య పరుస్తు సేవలు అందిస్తున్నందుకు గాను యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ గుర్రాల నాగరాజు కి ఉత్తమ జర్నలిస్ట్ గా సేవారత్న అవార్డు (పురస్కారం) లభించింది.ఈ అవార్డు ఎస్ ఎల్ పి చారిటబుల్ ట్రస్ట్, ఎస్ జే అర్ ఫౌండేషన్ ల ఆధ్వర్యంలో హైదారాబాద్ లోని చిక్కడపల్లిలో త్యాగరాయ కళాభవనంలో బహుజన యుద్ధ నౌక ఏపూరి సోమన్న, హైకోర్టు అడ్వకేట్ రాపోలు భాస్కర్ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ నాకు ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందనీ , నిజానికి జర్నలిజం వృత్తి అంటేనే కత్తిమీద సాములాంటిదని ఎన్నో ఒడిదోడుకులను నిత్యం ఎదుర్కొంటూ వార్తలు రాయాల్సిన పరిస్థితి ఉంటుందని అన్నారు, జర్నలిస్ట్ అంటేనే సరైన వేతనం లేని కలం కార్మికులు వారికి ఇలాంటి అవార్డులతో అయిన గుర్తింపు ఇవ్వడం మా లాంటి ఎందరో జర్నలిస్టుల పనికి దక్కిన గౌరవంగా భావిస్తున్నాను అని అన్నారు. రానున్న రోజుల్లో మరింత బాధ్యతగా విధులు నిర్వహిస్థానని అన్నారు.ఈ అవార్డులు అందించిన ఎస్ ఎల్ పి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ప్రముఖ గాయకురాలు లక్ష్మి ప్రసన్న, ఎస్ జే అర్ ఫౌండేషన్ చైర్మన్ లు సినీ నిర్మాతలు సామ శ్రీధర్ గుప్తా, సర్దార్ పంజాల వెంకటేశ్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మహిళ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గంగాపురం పద్మ, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి, ఐ వి ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుక్కటపు చంద్రశేఖర్, తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మహ్మద్

# పెర్కిట్ లో ఘనంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు



ఆర్మూర్ ఆగస్టు 09, వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కి శ్రావణ్ :ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ గ్రామంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకొని పెర్కిట్ గాంధీ పార్క్ వద్ద జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అశోక్ గంగాధర్ భాస్కర్ మహేష్ సాగర్ రంజిత్ మనోజ్ చిన్న గంగారం ముత్తన్న పాల్గొన్నారు

# సదాశివపేట పాఠశాల విద్యార్థుల కు షూ బుక్స్ పంపిణీ

**లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ మరియు ఎన్ టి టి. డి ఏ టి .ఏ సంయుక్తంగా విద్యార్థులకు మంచినీటి సౌకర్యం షూ బుక్స్ మెటీరియల్ పంపిణీ**



సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా సదాశివపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విద్యా వాతావరణాన్ని మెరుగుపరిచే దిశగా తెలంగాణకు చెందిన ఎన్జీవో లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ మరియు బహుళజాతి ఐటి కంపెనీ అయిన ఎన్ టి టి.డి ఏ టి .ఏ సంయుక్తంగా ముందుకు వచ్చి పాఠశాల లో చదువుతున్న 461 మంది విద్యార్థులకు రక్షిత మంచినీటి కోసం ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడంతోపాటు విద్యార్థులకు బూట్లు మరియు స్టేషనరీ కిట్‌ల పంపిణీ చేశారు. విద్యార్థుల ప్రాథమిక అవసరాలను తీర్చడానికి ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఆగస్టు 9 న జరిగింది. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎంఈవో శంకర్, ఎన్‌టీటీ డాటా వైస్ ప్రెసిడెంట్ ఇజ్రాయెల్ పాపాబత్తిని, హెచ్ఆర్ డైరెక్టర్ జుబేర్ వానీ, శిల్ప, మనీష తదితర ప్రముఖ అతిథులు హాజరయ్యారు. లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు మరియు సీఈ ఓ కౌముది నాగరాజు, డైరెక్టర్ శ్రీదేవి పుట్టా, హరిత, శ్రీనివాస్ మరియు భవాని ప్రాతినిధ్యం వహించారు. ఏ ఏ పీ సి. చైర్‌పర్సన్ అనిత, పాఠశాల హెచ్ఎం ఉమారాణి, పాఠశాల సిబ్బంది ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఎన్ టి టి. వైస్ ప్రెసిడెంట్ ఇజ్రాయెల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను అందించడానికి మరియు మరింత అనుకూలమైన అభ్యాస వాతావరణాన్ని సృష్టించే విస్తృత ప్రయత్నంలో తమ ఎల్లప్పుడూ చేయూత అందిస్తామని లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం అని అన్నారు.లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ ఈ సి ఓ కౌముది మాట్లాడుతూ పిల్లల ప్రాథమిక హక్కులైన విద్య, ఆరోగ్యం, భద్రత, సాధికారతల సాధనకు తమ సంస్థ కట్టుబడి ఉందని, ఎన్ టి టి .డి ఏ టి ఏ తమ ఆశయాల సాధనకు అందిస్తోన్న సహకారం మరువలేనిదని వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమా రాణి మాట్లాడుతూ విద్యార్థుల కోసం ఎన్ టి టి. డి ఎ డి ఎ. వారి సౌజన్యంతో లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ వారు మినరల్ వాటర్ ప్లాంట్ మరియు పిల్లల ఆత్మవిశ్వాసాన్ని పెంచే విధంగా షూస్ పంపిణీ చేసినందుకు వారికి పాఠశాల తరఫున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థుల కమ్యూనికేషన్ పెంపొందించడం కోసం లెర్నింగ్ స్పేస్ సహకారాన్ని అందిస్తే ఎంతోమంది విద్యార్థులు గొప్పవాళ్లుగా తయారవుతారని అన్నారు. విద్యార్థుల ఆట, పాటలతో ఎన్ టి టి . డి ఎ టి ఎ టీం వారి స్ఫూర్తిదాయకమైన మాటలతో కార్యక్రమం పాల్గొన్నారు.

# హైకోర్టు ప్రభుత్వ సహాయ న్యాయవాది (ఏజిపి)గా గోదావరిఖనికి వాసి కొమిరె సాయి ఆకర్ష్ నియామకం



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రాజు:హైకోర్టు ప్రభుత్వ సహాయ న్యాయవాది (ఏజిపి)గా గోదావరిఖని సీతా నగర్ కు చెందిన కొమిరె సాయి ఆకర్ష్ ని నియమిస్తూ న్యాయశాఖ కార్యదర్శి ఉత్తర్వులు జారీచేశారు. సాయి ఆకర్ష్, ఎల్ఎల్ బి మరియు ఎల్ ఎల్ ఎం ఉస్మానియా యూనివర్సిటీ నుంచి పూర్తి చేశారు.హహైకోర్టు లో గత ఎనిమిది సంవత్సరాలుగా న్యాయవాదిగా పనిచేస్తున్నారు. ఇతని క్రమశిక్షణను, అంకిత భావాన్నిహగుర్తించిన న్యాయశాఖ అనతి కాలంలోనే హైకోర్ట్ ప్రభుత్వ సహాయ న్యాయవాదిహఏజిపి)గా నియమించింది. ఈ సందర్భంగా నియామకానికి సహకరించిన అడిషనల్ అడ్వకేట్ జనరల్ రజినీకాంత్ రెడ్డి కి మరియు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. గోదావరిఖని బార్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారం




తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారం అని జిల్లా ఫారెస్ట్ అధికారి జోజి, డివిజన్ ఫారెస్ట్ అధికారి మోహన్ అన్నారు. శుక్రవారం తూప్రాన్ మండలంలోని ఇస్లాంపూర్ గ్రామ ఉన్నత పాఠశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటారు. అనంతరం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు వివిధ పోటీలు నిర్వహించగా గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...స్వచ్ఛదనం %-% పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గోనాలని వారు తెలిపారు. గ్రామాలలో ప్రజలు మొక్కలు నాటడం కాకుండా వాటి పరిరక్షణ చేపట్టాలని అటవీ అధికారులు కోరారు. అదేవిధంగా కొత్తదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇది ప్రతి ఒక్కరు బాధ్యత అని అన్నారు. ఏడాది వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 34 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు చంద్రశేఖర్, రవికుమార్, ఓం ప్రకాష్, చిరంజీవి, రజిని, కలీం, మమత, మానస, కైరన్నిస, వనజ, సుప్రియ, కవిత, లక్ష్మీ మౌనిక, భారత్, కిరణ్, ప్రశాంత్, కిరణ్, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు

# ఖేడ్ లో ఘనంగా అంతర్జాతీయ గిరిజన దినోత్సవం కార్యక్రమం

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 09 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్:
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి స్వగృహంలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి తనయుడు డీసీసీ ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో బంజారా సేవాలాల్ సాంగ్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ చౌహాన్ మరియు ప్రకాష్ లక్ష్మణ్ నర్సింగ్ తదితర నాయకుల సమక్షంలో ఇట్టి గిరిజన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకుని కేక్ కట్ చేస్తూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ చౌహాన్ మాట్లాడుతూ గిరిజనులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుటకు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల కోసం ప్రత్యేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తుందని మరియు విద్యా ఉపాధి వైద్య రంగాలలో సమాన అవకాశాలు కల్పిస్తామని మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు అనేక సందర్భాల్లో తెలియపరిచినరని గుర్తు చేస్తూ గిరిజనులందరూ ఐక్యమత్యంగా ఉండి తమ ప్రాంత అభివృద్ధికి రాజకీయ నాయకులందరూ కలిసికట్టుగా కృషి చేయాలని డీసీసీ



ప్రధాన కార్యదర్శి పి చంద్రశేఖరరెడ్డి తెలియపరుస్తూ గిరిజనులను కూడా ప్రపంచంలో ఐక్యరాజ్యసమితి గుర్తించిన రోజును గిరిజనులందరూ ఘనంగా జరుపుకోవాలని సూచించారు గిరిజనులందరూ తమ యొక్క విద్యార్థులను ఉన్నతమైన చదువులు చదివించాలని ప్రభుత్వాలు వారికి ఉన్నత విద్య కోసం 20 లక్షల రూపాయల వరకు బ్యాంకు ద్వారా రుణాలు ఇస్తుందని విదేశాలలో ఉన్నత విద్యను బోధించి మన నారాయణఖేడ్ ప్రాంతానికి వారు సేవ

# ఖేడ్ ధర్మ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ గా నియామకం ఆంజనేయులు గౌడ్.



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 09 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్:

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో శుక్రవారం నారాయణఖేడ్ నియోజకవర్గం ధర్మ స్టూడెంట్స్ యూనియన్ ప్రెసిడెంట్ గా ఇడిగి ఆంజనేయులు గౌడ్ డిఎస్పీ జిల్లా కార్యదర్శి అలిగే జీవన్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మనూర్ మండలం, బాధల్ గౌవ్ గ్రామానికి చెందిన ఇడిగి ఆంజనేయులు గౌడ్ నిరుపేద కుటుంబానికి చెందిన, ప్రస్తుతం ఖేడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సర%శీ% సీ.ఇ.సీ చదువుతున్నాడు. ఈ సందర్భంగా ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు డా. విశారాధన్ మహారాజ్ నాయకత్వం లో విద్యార్థి సమస్యలపై పోరాటం చేసా-_మని, పేద విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానని అన్నారు. అధ్యక్షులు గా ఎన్నికైన%శీ%దుకు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో డిఎస్పీ టౌన్ ఇంచార్జి ప్రభాకర్, సందీప్,

# రెండోరోజు కొనసాగిన న్యాయవాదుల ఆందోళన

ఆర్మూర్ ఆగస్టు 09 వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కీ శ్రావణ్ :జనగామ జిల్లా కేంద్రంలో న్యాయవాద దంపతులపై భౌతిక దాడులకు పాల్పడిన పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తు న్యాయవాదులు చేస్తున్న నిరసన, ఆందోళన శుక్రవారం రెండవ రోజు కొనసాగిందని నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్స్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా రెండు రోజులపాటు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. శుక్రవారం రోజున జిల్లాకోర్టు చౌరస్తాలో న్యాయవాదుల మానవహారంతో మానవతా విలువలు పోలీసులకు గుర్తు చేసినట్లు తెలిపారు. చట్టాన్ని రక్షించాల్సిన జనగామ పోలీసులు, చట్ట విరుద్ధంగా వ్యవహరించడం క్షమించరాని నేరమని జగన్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు మంథని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజానికి ఆదర్శప్రాయంగా ఉండాల్సిన పోలీసులే క్రిమినల్ చర్యలకు పాల్పడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. జనగామ లోని న్యాయవాదులు కోర్టు ఉత్త-




ర్వుల మేరకే వాటి సమాచారాన్ని తెలియజేయడానికి వెళ్లారని కానీ పోలీసులు రాక్షసుల వలే వ్యవహరించడం వారి నేరమయ వ్యవ-హారశైలిని తెలియజేస్తుందని అన్నారు. ఆందోళన కార్యక్రమంలో బార్ ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, కార్యదర్శి సురేష్ దొన్పల్, కోశాధికారి దీపక్, న్యాయవాదులు రజిత, శ్రీధర్, గైక్వాడ్, సుదర్శన్ రావు, సాయిలు, మానిక్ రాజు, వినయ్ కుమార్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# బోరంచ లో గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ ఆయిల్ పామ్ అవగాహన సదస్సు

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 09 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్:
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్



మండలం పరిధిలో బోరంచ గ్రామంలో శుక్రవారం మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్, గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ మే-నేజర్ వెంకటేశ్వర్లు, ఫీల్డ్ ఆఫీసర్ సమక్షంలో ఆయిల్ పామ్ సాగు పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ మేనేజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... పామాయిల్ ప్రపంచంలో కెల్లా అత్యధిక వంటనూనె దిగుబడి ఇస్తున్న పంట, ఇది సంవత్సరానికి హెక్టారు కు 4 నుండి 6 టన్నుల నునె దిగుబడి కలిగి ప్రపంచం మొత్తం వంట నునెల ఉత్పత్తి లో ప్రముఖ పాత్ర సంతరించుకోన్నది. పండు యొక్క పీచు భాగము నుండి పామాయిల్ ను కెర్నల్ భాగము నుండి ఫామ్ కెర్నల్ ఆయిల్ ఉత్పత్తి చేస్తుంది. తెలంగణ లోని ఆయిల్ పామ్ సాగుకు అనువైనవిగ గుర్తించిన ప్రాంతాల్లోని అన్ని రకాల నేలల్లో ను ఆయిల్ పామ్ తోటలను పెంచవచ్చు నీటి వసతి కలిగిన నేలలు ఉండాలి తేమ కలిగిన మురుగు పోయె సౌకర్యం కలిగిన లోతైన బంద్రు నేలలు అనువైనది ఉదజని సూచిక 6.5-7.5 ఈ పంట సాగుకు అనుకూలం, వర్షాధారం సాగు క్రింద ఆయిల్ పామ్ సాగుకు పనికిరాదు. నెలకు 150 మరి. మీ. లేదా సంవత్సరానికి 2500-4000 మరి. మీ లో సమముగా విస్తరించిన వర్షపాతం అవసరం, కానీ మన దేశంలో పామాయిల్ సాగుకు గుర్తించిన ప్రాంతంలో చాలినంత వర్షపాతం లేనందువల్ల సాగునీటి తో పండిస్తున్నారు. సరాసరి అత్యల్ప ఉష్ణోగ్రత 16-22శీ సెంటిగ్రేడ్ మరియు సరాసరి అత్యధిక ఉష్ణోగ్రత 34-44శీ సెంటిగ్రేడ్ లో మధ్య సాగు చేయవచ్చు. సూర్యరశ్మి రోజుకు 5 గంటల కంటే తక్కువ కాకుండా ఉండాలి. గాలిలో 80 శాతం కంటే ఎక్కువ ఉండాలి. టెనెరా హైబ్రిడ్ ప్రపంచం మొత్తం మీద పండించే ఏకైక వండగము, ఇది పలుచని పెంకు మధ్యస్థం నుండి అధికముగా పీచు భాగము మరియు ఎక్కువ నునె శాతము కలిగి ఉండును అని సూచించారు. అనంతరం ఆయిల్ పామ్ మొక్కలు మరియు ఇతర సమాచారానికి సంబంధించిన వివరాలు సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ భరత్ 7680097925, వెంకటేశ్వర్లు 7989667434 చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి



## తహశీల్దార్ లాల్ బహదూర్

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట : ప్రతి ఒక్కరూ భాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని స్థానిక తహశీల్దార్ లాల్ బహుదూర్, ఎంపిడిఓ భూక్యా యాకూబ్ నాయక్ కోరారు. స్వచ్చదనం పచ్చదనం కార్యక్రమమలో భాగంగా స్థానిక తహశీల్దార్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ పున్న వెంకన్న, గ్రామ పంచాయితీ కార్యదర్శి ఖదీర్, కార్యాలయ సిబ్బంది, గ్రామ పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పెర్కిట్ లో పోచమ్మ గుడి వద్ద ఘనంగా నాగుల పంచమి వేడుకలు

ఆర్మూర్ ఆగస్టు 09, వాస్తవ తెలంగాణ ప్రతినిధి లిక్కీ శ్రావణ్ :ఆర్మూర్ పట్టణంలోని పెర్కిట్ లో గల పోచమ్మ గుడి వద్ద, నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగుల పంచమి సందర్భంగా శుక్రవారం ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేసి భక్తిశ్రద్ధలతో పుట్టలో పాలు పోసి పూజలు చేయడం జరిగింది. ప్రతి సంవత్సరం మాదిరిగానే నాగుల పంచమి రోజు భక్తులు ఈ ఆలయానికి అత్యధిక సంఖ్యలో విచ్చేసి వారి మొక్కులను తీర్చుకుని తీర్థప్రసాదాలు తీసుకోవడం జరుగుతుంది.



# సెట్విన్ చైర్మన్ గా పదవి బాధ్యతలు చేపట్టిన

**గిరిధర్ రెడ్డి కు అభినందనలు తెలిపిన.**
**ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి.**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 09 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్: హైదరాబాద్ లో సెట్విన్ చైర్మన్ గా శ్రీ గిరిధర్ రెడ్డి పదవి బాధ్యతలు ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న నారాయ-ణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేస్తు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు



ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పేడరల్ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు.

**ఖేడ్ న్యాయవాదుల విధులు బహిష్కరణ.**



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 09 వాస్తవ తెలంగాణ న్యూస్ రిపోర్టర్:
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో శుక్రవారం రాష్ట్ర పేడరల్ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు న్యాయవాద దంపతులు అంమృత రావు కవిత ల పై జానగాం పోలీస్ ల దాడిని ఖండిస్తూ దాడి చేసి పోలీస్ లపై చట్ట పరమైన చర్యలు తీసుకోని విధులు బహిష్కరిస్తూ న్యాయవాదుల రాక్షణ చట్టం తీసుకురావాలి అని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమం లో బార్ అధ్యక్షులు నర్సారెడ్డి కార్యదర్శి లక్ష్మన్ రావు మారుతీ రెడ్డి బోజి రెడ్డి సంగమేశ్వర్ రెడ్డి సుధాకర్ శేష రావు విష్ణు

# ఆర్థిక సాయం అందజేత

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట : రామన్నపేట మండలం వెల్లంకి గ్రామంలో టిఎస్ఆర్- టీఎమ్ఆర్ హ్యాండ్లూమ్స్ లో పనిచేసే చేనేత కార్మికుడు రావిటి రమేష్ భార్య ఇటీవల మరణించింది. వారి మరణ వార్త తెలుసుకున్న టిఎస్ఆర్-టీఎమ్ఆర్ హ్యాండ్లూమ్స్ అధినేత ఇడెం శ్రీనివాస్ మృతురాలి దహన సంస్కారాల నిమిత్తం ఇడెం స్వ-రూప స్మారక సేవా సంస్థ తరఫున 5000 రూపాయలు ఆర్థిక సం-



-యం అందజేశారు. ఈ కార్యక్రమంలో రవ్వ ఇస్తారి వనం వెంకటేశం ఐటిపాముల పెద్దులు తాటిపాముల శేఖర్ గౌడ్ ,వనం సత్తయ్య, సతీష్, అశోక్, వెంకటేశం తదితరులు ఉన్నారు.

# టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయ



వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేట : సీనియర్ టైలర్ పిట్టల శ్రీనివాస్ ఆకాల మృతి పట్ల టైలర్ అసోసియేషన్ రామన్నపేట ఆధ్వర్యంలో పిట్టల శ్రీనివాస్ కుటుంబానికి 41600 ఆర్థిక సాయం అందజేశారు. ఆ కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ మండల శాఖ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు సంగిశెట్టి వేణుగోపాల్ మాదాసు నరసింహ మహమ్మద్ నజీర్ కుటుంబాన్ని పరామర్శించి వారికి మనో ధైర్యం చెబుతూ ఈ కార్యక్రమంలో ఎండి అతిక్ బాబా వర్కాల మల్లేశం ఏలూరి రవి చెరుకు సాయికుమార్ సత్యనారాయణ బిట్ల రమేష్ లవనం ఉపేందర్ నౌషిక్ తదితరులు పాల్గొన్నారు

# విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

వాస్తవ తెలంగాణ ప్రతినిధి రామన్నపేటలిభువనగిరి పట్టణ



కేంద్రంలో జరిగే విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులను జయప్రదం చేయండి ఎఆవాజ్ జిల్లా కార్యదర్శి మీర్ ఖాజా అలీ. ఈరోజు ఇంద్రపాలనగరం గ్రామంలో ఆవాజ్ కమిటీ సభ్యులతో కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మీర్ ఖాజా అలీ మాట్లాడుతూ మైనార్టీలలో పెరుగుతున్న పేదరికం నిరక్షరాస్యత నిరుద్యోగం వెనుకబాటుతనం వంటి సమస్యలతో పాటు లౌకిక ప్రజాస్వామ్య పరిరక్షణ రాజ్యాంగ చట్టహక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా విశాల ప్రాతిపదికన పనిచేస్తున్న ఆవాజ్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతు లు ఆగస్టు 10, 11 వ తేదీలలో భువనగిరి పట్టణంలో జరుగుతున్నాయని తెలిపారు దేశంలో మైనార్టీలు ఆర్థికంగా సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిపోయారని నిరుద్యోగం పేదరికం నిరక్షరాస్యతతో కొట్టుమిట్టాడుతున్నారని తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలిపారు ఈనెల 10 ,11న జరిగే శిక్షణ తరగతులను అత్యధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆవాజ్ నాయకులు ఎండి జానీ ఖాన్, ఎస్డి ఖాదర్ ,ఎండి నసీర్ ,మీరు వాజిద్ అలీ ,ఎం ఏ హలీం, మీర్ అహ్మద్ అలీ ,సద్దాం హుస్సేన్, ఎంఏ ముబీన్ ,ఎండి నయీమ్ ఎం ఏ సాజిద్ ,ఎస్ డి ఖలీల్ ,ఎస్కే బషీర్ ఎస్కే చాంద్ తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ లో నేటి నుంచి క్యాట్ -కో దశాబ్ది ఉత్సవాలు



కొడారి వెంకటేష్

వాస్తవ తెలంగాణ ప్రతినిధి భువనగిరి :తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆగస్టు 10, 11, తేదీల్లో నలగొండ జిల్లా నాగార్జునసాగర్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించే వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని వినియోగదారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ కోరారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, రాష్ట్రంలోని వివిధ వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, నూతనంగా వినియోగదారుల సంఘాలను ఏర్పాటు చేయాలనుకునే వారు హాజరగుతారని ఆయన అన్నారు. రెండు రోజులపాటు జరిగే వర్క్ షాప్ లో "నూతన వినియోగదారుల హక్కుల పరిరక్షణ చట్టం - 2019", ఆహార భద్రత చట్టం, తూనికల కొలతల శాఖలో వచ్చినటువంటి మార్పులు- చేర్పులు, ఐఎస్ఐ, బిఐఎస్ , హాల్ మార్క్, ఆగ్ మార్క్, సిల్క్ మార్క్, తదితర నాణ్యతా ప్రమాణాల చిహ్నాల గురించి, రేర (రియల్ ఎస్టేట్ రెగ్యులేషన్ యాక్ట్) , సంబంధిత శాఖల అధికారులు వివరిస్తారని ఆయన తెలిపారు. వినియోగదారుల హక్కులు, బాధ్యతలు, వినియోగదారుల సమస్యలు, పరిష్కార మార్గాలు అనే అంశంపై కూడా సమావేశంలో చర్చిస్తారని ఆయన అన్నారు. ఈ సమావేశానికి హాజరయ్యే వారు, ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన కోరారు. వివరాలకు సెల్ నెంబర్ : 9440134610.9059188199 లను సంప్రదించాలని ఆయన

# జి జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫర్నిచర్ అందజేత

**-ఆఫీస్ ఫర్నిచర్ ను అందజేసిన లయన్ నివేదన్ గుజరాతి**

ఆర్మూర్ ఆగస్టు 09వ దినం ప్రతినిధి లిక్కీ శ్రావణ్ : ఆర్మూర్ పట్టణంలోని జి జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో అవసర నిమితం కావలసిన ఫర్నిచర్ ఆఫీస్ టేబుల్, ఆఫీస్ వీల్ చెర్, విజిటర్స్ చెర్స్ లను ట్రాఫిక్ సిఐ వొడి రమేష్ కి ప్రధానం చేయడం జరిగిందని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ నివేదన్ గుజరాతి ఎంజెఎఫ్ పేర్కొన్నారు అనంతరం సిఐ మాట్లాడుతూ తమ ఆఫీస్ కొరకు ఫర్నిచర్ అవసరం వుందని వారి దృష్టికి తేవడం జరిగింది అందుకు వెంటనే స్పందించి కేవలం 4 రోజులలోనే ఇట్టి ఫర్నిచర్ పోలీస్ స్టేషన్ కు ఇవ్వడం జరిగిందని అందులో భాగంగానే సామాజిక సేవలోఎల్లపుడూ నివేదన్ ముందు వరసలో వుంటాడని అభినందిస్తూ వారికి ధన్యవాదములు తెలిపినారు ఇట్టి కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆదర్శ్



మాజీ అధ్యక్షులు డి జే దయానంద్, బొచ్కర్ వెను, జెస్సు ఆనంద్, బెల్దార్ శ్రీనివాస్, కాశినాథ్, గోపి మరియు ట్రాఫిక్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు

# రీగల్ షూ మార్ట్ సర్కిల్ వద్ద ఘనంగా ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి రాజు: పెద్ద పల్లి జిల్లా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజు ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఐ వైసి 64 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రామగుండం నియోజకవర్గ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండీ నాజీముద్దీన్ మరియు యువజన కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షులు కౌటం సతీష్ అధ్వర్యంలో స్థానిక రీగల్ షూ మార్ట్ సర్కిల్ వద్ద ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ మరియు ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి హాజరై యువజన కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించి అనంతరం కేకే కట్ చేసి ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ యువజన విభాగం కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక అని, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరంతరం ప్రజల్లో ఉండి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు వారికి చేరేలా సహకరించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వారు కోరారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ శాఖల అధ్యక్షులు, నాయకులు, కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్ల అధ్యక్షులు, డివిజన్ కమిటీ నాయకులు, వివిధ డివిజన్ల సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, మరియు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో పలు కార్మిక సంఘాల నిరసన

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సంగారెడ్డిలోని కొత్త బస్టాండ్ ముందు సిఐటియు, ఏఐటియుసి ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి, ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. కార్మికులకు ఇలాంటి ఉద్యోగ భద్రత లేకుండా పని చేయించుకుని కార్మికులను మోసం చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వ విధానాలు ఎవరికి నచ్చడం లేదని వారు నిరసనలు తెలిపారు. అలాగే రైతులకు వ్యతిరేక విధానాల తప్ప రైతులకు గిట్టుబాటు అయ్యి ప్రభుత్వం ఏ పనులను చేయడం లేదని ఆయన విమర్శించారు. రైతులకు అందవలసిన కేంద్ర ప్రభుత్వ నిధులువిధానాలు ఎవరికి అందడం లేదని వారు తెలిపారు రైతే రాజు అన్న అన్నటువంటి సామెతను దృష్టిలో పెట్టుకొని మర్చిపోయి రైతు వ్యతిరేక విధానాలకు అవలంబిస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వ విరుద్ధంగా నిరసన వ్యక్తం చేశామని వారు తెలిపారు. ఈ



సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు రాజయ్య నాయకులు పాల్గొన్నారు.

# శంకర్పల్లిలో ఘనంగా నాగుల పంచమి పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు చేసిన మహిళలు



శంకర్‌పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: నాగుల పంచమిని పురస్కరించుకోని శంకర్‌పల్లి మండలంలోని దేవాలయాలు శుక్రవారం మహిళలతో కిక్కిరిసిపోయాయి. తెల్లవారుజాము నుంచే మున్సిపల్ పరిధిలోని అయ్యప్ప టెంపుల్, శివాలయం, సాయిబాబా టెంపుల్, పోచమ్మ దేవాలయల ఆవరణలో ఉన్న పుట్టలో పాలు పోసి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ముఖ్యంగా హనుమాన్ దేవాలయంలోని శివాలయం భక్తులతో కిటకిటలాడింది. మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ బుల్కాపూర్ రేణుక ఎల్లమ్మ ఆలయంలో, మూడవ వార్డు కౌన్సిలర్ రాధాబాలకృష్ణ విఠలేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

శంకర్పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్

శంకర్‌పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్ :సీజనల్ వ్యాధులు నివారించేందుకు ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించినట్టు శంకర్‌పల్లి చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. పట్టణ పరిధి 15వ వార్డులో శుక్రవారం సీజనల్ వ్యాధులు, దోమలను నివారించేందుకు ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ తమ ఇంటి శుభ్రతతో పాటు, చుట్టూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, మేనేజర్ అంజన్ కుమార్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# కేబుల్ ఆపరేటర్లతో విద్యుత్ అధికారుల సమావేశం.


సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం : సంగారెడ్డి పట్టణంలోని కేబుల్ ఆపరేటర్లతో విద్యుత్ శాఖ అధికారులు కార్యాలయంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఏడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, పాడైపోయిన కేబుల్ వైర్లను వెంటనే స్తంభాల నుంచి తొలగించాలని సూచించారు. వర్షాకాలంబు వచ్చింది కనుక వర్షాలు పడేటప్పుడు ఆ వైర్లకు నీళ్లు వచ్చి స్తంభాల వెంబడి నడిచే వారికి షార్ట్ సర్క్యూడా వచ్చే అవకాశం ఉందని ఏడికి తెలిపారు. మంచి వైర్లను ఉంచుకొని పాడైపోయిన వైర్లు తీసేయాలని సూచించారు, పాడైపోయిన వైర్లు తెగి కిందపడి రోడ్డు వెంబడి వెళ్తున్నటువంటి వెహికల్ లకు అంతరాయం కలుగుతుందని ఆయన తెలిపారు స్కూటర్లకు సైకిల్ కిందపడిన అటువంటి రోజులు ఉన్నాయని ఆయన తెలిపారు. అలాంటప్పుడు కేబుల్ ఆపరేటర్లకు వెంటనే స్తంభాల నుంచి తొలగించాలని సూచించారు. ఈ సమావేశంలో, ఏఈలు



సంతోష్ పవర్, రాజయ్య పాల్గొన్నారు.

# జీవో 22ను అమలు చెయ్యాలని సింగరేణి కార్మికులు కలెక్టర్ కు వినతి

రామగుండం, వాస్తవ తెలంగాణ న్యూస్ రాజు: సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికులకు అతి తక్కువ వేతనాలు ఇస్తూ శ్రమదోపిడికి గురి చేస్తున్నది. చాలీచాలని వేతనాలు ఒప్పందాల ఉల్లంఘన చట్టబద్ధహక్కుల ఉల్లంఘనతో సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులంతా అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. హై పవర్ కమిటీ వేతన ఒప్పందం అమలు లేక, 18 రోజుల సమ్మె సందర్భంగా చేసుకున్న ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ, ఒకపక్క అధికారుల వేధింపులు ఒకపక్క అది తక్కువ జీతాలతో కాంట్రాక్టు కార్మికులంతా చావలేక బతకలేక కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి ఉన్నది. ఈ పరిస్థితల్లో ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఇప్పటికే కోల్ బెల్ట్ పరిధిలో ఉన్న మంత్రులకు ఎమ్మెల్యేలకు ఎంపీలకు అందరికీ కాంట్రాక్టు కార్మికుల సమస్యను వివరిస్తూ వినపత్రాలు ఇవ్వడం జరిగింది. అయినప్పటికీని ప్రభుత్వం స్పందించడం లేదు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కోల్ బెల్ట్ పరిధిలో ఉన్న పెద్దపెల్లి, మంచిర్యాల, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖమ్మం, భూపాలపల్లి జిల్లా జిల్లా, కలెక్టర్ లందరికీ జీవో నెంబర్ 22 గెజిట్ చేసి అమలు చేయాలని పత్రాలు ఇవ్వడం జరిగింది. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి



ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని జీవో నెంబర్ 22 గెజిట్ చేసి సింగరేణిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. కాంట్రాక్ట్ కార్మికులు అవసరమైతే నిరవధిక సమ్మెకు కూడా సిద్ధంగా ఉండాలని పిలుపునిస్తున్నాం. తోకల రమేష్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# కర్బుజ కాయ మీద అద్భుత నాగు పంచమి చిత్రం

**చిత్రించి భక్తిని రామకోటి రామరాజు**

గజ్వేల్,వాస్తవ తెలంగాణ న్యూస్:హిందువుల పవిత్రమైన నాగుల పంచమి పురస్కరించుకొని వినూతనంగా కర్బుజ కాయ మీద శివలింగం, త్రిశూలం, నాగ దేవత చిత్రాలను అత్య అద్భుతంగా చిత్రించి శుక్రవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి భక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు .ఈ సందర్బంగా మాట్లాడుతూ మహిళలు ఉదయమే భక్తి శ్రద్దలతో గుడికి వెళ్లి పుట్టలో పాలు పోసి మొక్కులు చెల్లించు కుంటారు. శ్రావణమాసం అంతా కూడ భక్తులు భగవన్నామ స్మరణలో గడుపుతారన్నారు. గత సంవత్సరం అవాలతో చిత్రించానన్నాడు.

# మొక్కలు నాటి సంరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక భాధ్యత: రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్

శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: మొక్కలను నాటి సంరక్షించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్ అన్నారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి బుల్కాపూర్ 4, 5 వార్డులలో వనమహోత్సవం కార్యక్రమం జరిగింది. అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్, మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ తో కలిసి మొక్కలను నాటి నీరు పోశారు. అనంతరం పట్టణ పరిధిలోని డంపింగ్ యార్డును అడిషనల్ కలెక్టర్ సందర్శించారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షణ చేపట్టితే పచ్చదనంతో పాటు ఆక్సిజన్ లభ్యమవుతుందన్నారు. వర్షాకాలంలో ప్రభావితమయ్యే వైరల్ ఫీవర్ మరియు ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ వెంకట్



రామ్ రెడ్డి, కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించిన: చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం




శంకర్‌పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్: మైనర్లు వాహనాలు నడపరాదని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం అన్నారు. శుక్రవారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధి ఫతేపూర్ బ్రిడ్జి దగ్గర మైనర్లకు, డ్రైవర్లకు, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని మైనర్లు బండ్లు నడపరాదని, 18 సంవత్సరాలు నిండకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. డ్రైవర్లు అందరూ కచ్చితంగా యూనిఫామ్ ధరించాలన్నారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. సెల్ ఫోన్లు మాట్లాడుతూ రోడ్లు దాటొద్దని తెలిపారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనం నడపరాదన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, లేనియెడల కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ అశోక్ పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ఘనంగా నాగుల పంచమి వేడుకలు



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. నాగుల పంచమి సందర్భంగా నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన సంగారెడ్డి మహిళలు. నాగల పంచమి సందర్భంగా శుక్రవారం సాయి నగర్ లోని హనుమాన్ దేవాలయం వద్ద గల టెంపుల్ వద్ద ఉన్నటువంటి పుట్టలో మహిళలు పాలు పోసి పండ్లు పసుపు కుంకుమలతో నాగదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి నారు. ఈ సందర్భంగా శ్రావణమాసం ప్రారంభమైన సందర్భంగా ముందుగా మహిళలు అందరికీ నాగుల పంచమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. శ్రావణమాసం అంటేనే పసుపు కుంకుమలతో అమ్మవారికి పూజించడం అని అంటారు ఈరోజు పుట్టకు పాలు పోయడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం అని నాగుల పంచమి రోజు నాగదేవత ఆరాధనకు ఎంత ప్రాముఖ్యత ఉంది అని ప్రజలు తెలిపారు. నాగల పంచమి రోజున నాగదేవతతో పాటు శివుడిని పూజించడం వల్ల కాలసర్ప దోషాలతో సహజీవంలోని అన్ని సమస్యలు తొలగిపోతాయని సుఖసంతోషాలు కలుగుతాయని ప్రజల నమ్మకం ప్రతి సంవత్సరం నాగదేవతను పూజించడం పాలు పోయడం శ్రావణమాసంలో అక్క చెల్లెలు అందరూ పూజలు చేయడం జరుగుతుంది అదేవిధంగా అందరికీ మంచి జరగాలని, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని సుఖ సంతోషాలు ఉండాలని నాగలపంచం రోజున నాగదేవతను కోరుకుంటారు. పురుగులు, కీటకాల నుంచి పాములు పొలాలలో రక్షణ కల్పిస్తాయి. వాటికి ఏదైనా అపాయం చేస్తామని భయంతో అవి మనపై,అవి ఎక్కడ కాటేస్తాయని భయంతో మనం వాటిపై దాడి చేస్తాం, దీంతో మనుషులు పాముల మధ్య ఉన్న భయాన్ని పోగొట్టేందుకు రైతులకు సాయపడే సర్పాలు అంతరించిపోకుండా పెద్దలు నాగుల పంచమి కి పుట్టలో పాలు పోయాలని ఆచారాన్ని తీసుకొచ్చారట. ఈలో పాల్ పోషణ నాగదేవతను దర్శించుకోవడం వల్ల సర్ప దోషాలన్నీ తొలగిపోతాయని నమ్ముతారు.

# పర్యావరణ పరిరక్షణకు అందరం కలిసి కృషి చేద్దాం

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం. స్వచ్ఛతనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దామని మున్సిపల్ చైర్మన్ విజయలక్ష్మి అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపాలిటీలోని నాలుగో వార్డులో శుక్రవారం మొక్కలు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటిముందు మొక్కలను పెంచుకోవాలని కోరారు. అలాగే ప్రతి స్కూలు నందు బడి పిల్లలకు మొక్కలు పెంచాలని ఆమె సూచించారు. మొక్కలు పెట్టినంత మాత్రాన మొక్కలు పెరగవని వాటిని జాగ్రత్తగా పెద్దగా అయ్యేవరకు చూసుకోవాలని ఎవరు నాటిన మొక్కను వారే చూసుకోవాలని తెలిపారు. మొక్కలు ఉంటేనే వాతావరణం అనుకూలిస్తుందని అలాగే మొక్కల వల్ల వర్షాలు కూడా కురిసేఅవకాశాలు ఉంటాయని మున్సిపల్ చైర్మన్ ప్రసాద్ తెలిపారు. ఇలాంటి అప్పుడు ప్రతి ఒక్కరు కృషిచేసి ప్రతి ఇంట మొక్కలు నాటి పెంచాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ప్రసాద్ చవన్ పాల్గొన్నారు.




# మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారం



**- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్**

వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ జిల్లా ప్రతినిధి ఆంజనేయులు: మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారం అని మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు అన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని 12వ వార్డు మాధవీనగర్ కాలనీలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా చెట్లను నాటారు. అనంతరం మున్సిపల్ శాఖ స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు వివిధ పోటీలు నిర్వహించగా గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్వచ్ఛదనం %-% పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గోనాలని ఆయన తెలిపారు. అధికారులు ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ప్రజలు ఏ పని పై వచ్చిన వారికి జవాబుదారీగా వ్యవహరించడమే కాకుండా వారి పని పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడీషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మెన్ తొడుపునూరి చంద్రపాల్, బొజ్జ పవన్, కౌన్సిలర్ లు దాయర లింగం, దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, మేడి మధుసూదన్, దుర్గప్రసాద్, నిఖిల్, సమీ, బాని, రాగి అశోక్, బొద్దుల క్రిష్ణ, అంజద్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజిరెడ్డి, రాజాసింగ్, గూడూరి శంకర్, సాదిక్ అలీ ఖాన్, పరుశురాం, లక్కరు శ్రీనివాస్, నరేశ్ లతో పాటు మున్సిపల్ సిబ్బంది మున్సిపల్ డి.ఇ. మహేశ్, మున్సిపల్ కమీషనర్ జానకీ రాం సాగర్, మున్సిపల్ సిబ్బంది మల్లిఖార్జున్, టిపిఓ భూపతి, ఆర్.పి.లు తదితరులు పాల్గోన్నారు.

# అర్హులైన రైతులందరి రుణాలు మాఫీ చేస్తాం

**రైతులు ప్రత్యామ్నాయ పంటలపై మొగ్గు చూపాలి.**
**గత ప్రభుత్వంలో రైతుబంధు పేరిట నిధులు దుర్వినియోగం.**
**మంత్రి తుమ్మల. నాగేశ్వరరావు.**
**కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి.**

వాస్తవ తెలంగాణ కోదాడ : రైతులు వరి పంట కంటే ఎక్కువ ఆదాయం వచ్చే ప్రత్యామ్నాయ పంటలు పండించడానికి మొగ్గు చూపాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల. నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి తో కలిసి రైతులతో సమావేశమై మాట్లాడారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా,వరి పంటకు బోనస్ ఇతర ప్రభుత్వ పథకాలకు సంబంధించి రైతుల నుండి సలహాలు, సూచనలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ రైతు భరోసా నిధులు నిజంగా పంట పండించే రైతుకు అందాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని గత ప్రభుత్వం చేసిన తప్పులు తమ ప్రభుత్వం చేయదన్నారు. ఇంకా నాలుగు జిల్లాల్లో రైతుల నుండి అభిప్రాయాల సేకరణ జరుగుతుందని ఆ వెంటనే రైతులందరికీ ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేస్తామన్నారు. మూడో విడత రుణమాఫీ నిధులు ఆగస్టు 15న విడుదల చేస్తామని ఇంకా అర్హత కలిగి రుణమాఫీ కానీ రైతుల జాబితాను సేకరించి తప్పులను సరిచేసి 15 తర్వాత అందరి రుణాలు మాఫీ చేస్తామని తెలిపారు. ఈ సీజన్ నుంచే సన్న వడ్లకు



500 రూపాయలు బోనస్ ఇస్తామన్నారు. అదేవిధంగా రైతులు అధిక మోతాదులో యూరియా,పురుగు మందుల వాడకం తగ్గించాలన్నారు. పామాయిల్ తోట సాగు చేసే రైతులకు ప్రభుత్వం నుంచి 55వేల రూపాయలు సబ్సిడీని అందజేస్తున్నామని రైతులందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పిసిసి డెలిగేట్ నెంబర్ చింతకుంట్ల. లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఎర్నేని బాబు,ఆర్డీవోహోసూర్యనారాయణ,వ్యవసాయ అధికారి రజిని,ఇర్ల. సీతారాం రెడ్డి,బచ్చు.అశోక్,ముస్తఫా,బాగ్దాద్, శేషు,శమి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నార.

# తొగర్రాయి శ్రీ మరకత మహాలక్ష్మి దేవాలయం లో కుంకుమ పూజ



వాస్తవ తెలంగాణ కోదాడ :సూర్యాపేటజిల్లా కోదాడ నియోజకవర్గంలోని తొగరాయి గ్రామంలో ఉన్న శ్రీ మరకత శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా కుంకుమ పూజ నిర్వహించారు. ఈరోజు ఉదయం నుండి అమ్మవారికి పంచామృత రుద్రాభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అర్చకులు పుల్లేశ్వర శర్మ అమ్మవారికి మహిళా భక్తుల ఆధ్వర్యంలో కుంకుమ పూజ నిర్వహించారు. తదనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ, 16వ తారీకు రెండవ శుక్రవారం ఏకాదశి పర్వదినం సందర్భంగా అమ్మవారికి పంచామృత రుద్రాభిషేకం, ఉదయం 10 గంటలకు వరలక్ష్మి వ్రతలు సామూహికంగా జరుపబడుతుందని తెలియజేశారు. అదేవిధంగా రాత్రి 7 గంటలకు అమ్మవారికి సహస్ర పుష్పార్చన మల్లెపూల తోటి, రాత్రి 8 గంటలకు అమ్మవారికి పంచ హారతులు, తధానంతరం తీర్థప్రసాదాలు వితరణ కలదని తెలియజేశారు. ప్రతి శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని, నాలుగవ శుక్రవారం అభిషేకం, శ్రీ చక్ర అర్చన, సామూహిక లలిత సహస్రనామ%శీ%, కుంకుమార్చన, సాయంత్రం నవవిధ హారతులు వివిధ కార్యక్రమాలు ఉంటాయని తెలియజేశారు.ఇట్టి కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆలయ కమిటీ వాళ్ళు ప్రార్థిస్తున్నారు.

# వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్లకు కట్టబెట్టేందుకు కేంద్రం కుట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి

రామన్నపేట వాస్తవ తెలంగాణ :వ్యవసాయ రంగాన్ని కార్పోరేట్లకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతుందని అలాంటి చర్య మానుకుని బడ్జెట్ లో వ్యవసాయానికి కేటాయింపులను పెంచి సవరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి అన్నారు. స్థానిక సుభాష్ సెంటర్లో రైతు సంఘం,వ్య.కా.స,సిఐటియు ఆధ్వర్యంలో దేశ వ్యాపిత పిలుపులో భాగంగా కార్పోరేట్ లూటర్స్ క్విట్ ఇండియా కార్యక్రమం సందర్భంగా కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపి అనంతరం మాట్లాడుతూ విదేశీ కార్పోరేట్లకు 5శాతం పన్ను రాయితీ ఇస్తూ ,కార్పోరేట్లకు బడ్జెట్ ను అనుకూలంగా మార్చి దేశియ వ్యవసాయాన్ని విచ్చిన్నం చేసేందుకు మోడీ సర్కార్ చూస్తూందన్నారు. వ్యవసాయ పరిశోదనకు అమేజాన్,సిన్ జంటా,జేయర్,ఐసిఏఆర్ ఒప్పందాన్ని రద్దు చేయాలన్నారు. మూడో సారి అధికాలోకి వచ్చిన మోడీ సర్కార్ రైతులకు,వ్యవసాయ కార్మికులను,కార్మికులను మోసం చేస్తూందన్నారు.రైతు ఉద్యమం సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు.స్వామినాథన్ కమీషన్ సిఫారసు ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర కల్పించాలని అన్నారు.ఎరువుల సబ్సిడికి కెటాయించాల్సిన పద్దును కేంద్రం కోత విదించిందన్నారు.పెరిగిన బడ్జెట్ కు అనుకూలంగా నిధులు



కెటాయింపు లేదన్నారు. రైతు,కార్మికులపట్లమోడీ ప్రభుత్వ నిరంకుష వైకరి నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిరసన తెలుపుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జల్లల పెంటయ్య,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గొరిగె సోములు,సిపియం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటే,రైతు సంఘం మండల అధ్యక్ష,కార్యదర్శులు గన్నెబోయిన విజయభాస్కర్,బోయిని ఆనంద్,గాదె నరేందర్,బల్గూరి అంజయ్య,నాగటి ఉపేందర్,యండి రషీద్,శానగొండ వెంకటేశ్వర్లు,గోగు లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశాన్ని కాపాడుకుందాం



వాస్తవ తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు :కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక రైతు ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ ఈరోజు మెదక్ పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ చౌరస్తా వద్ద ఐద్వా, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ పట్టుకొని నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బి బసవరాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే.మల్లేశం, ఐద్వా జిల్లా కార్యదర్శి గీత, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అజయ్ లు మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టిన వెంటనే తన నయా ఉదారవాద సంస్కరణలకు దూకుడుగా కార్మిక కర్షక వ్యతిరేక బడ్జెట్ ను ప్రవేశపెట్టిందన్నారు. ఆగస్టు 9 క్విట్ ఇండియా డే సందర్భంగా కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక బడ్జెట్ను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో ఈరోజు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నార మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోళ్లను తీసుకొస్తూ కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. సామాన్యులకు మాటల్లో సంపన్నులకు కార్పొరేట్లకు మూటలు వడ్డించే విధంగా మోడీ ప్రభుత్వం కేంద్రంలో బడ్జెట్ను ప్రవేశపెట్టిందన్నారు. అత్యంత కీలకమైన వ్యవసాయ పారిశ్రామిక రంగానికి ఈ బడ్జెట్లో ప్రాధాన్యత ను ఇవ్వలేదన్నారు. అన్ని రంగాల్లో కార్పొరేట్లకు పెద్దపీట వేసిందన్నారు. స్కీం వర్కర్స్ ను కార్మికులుగా గుర్తించాలని కోరిన ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అసంఘటిత కార్మికుల సంక్షేమం పట్టించుకోవడం లేదన్నారు. సుదీర్ఘ రైతు పోరాట ఫలితంగా రద్దు చేసిన రైతు చట్టాల సందర్భంగా ఇచ్చిన హామీల అమలుకు నిర్దిష్ట చర్యలు తీసుకోవడం లేదు గ్రామీణ ఉపాధి హామీని బలోపేతం చేసేందుకు తగిన బడ్జెట్ను కేటాయించలేదన్నారు. అనేక త్యాగాలు రక్త తర్పణలతో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ గా మారుస్తూ పార్లమెంటులో చట్టం చేసిందన్నారు వేతనాల కోడ్ చట్టంతో కనీస వేతనాలు నిర్ణయించే మౌలిక విధానానికి మంగళం పాడింది అన్నారు పారిశ్రామిక సంబంధాల కోడ్ చట్టంతో సమ్మె హక్కులను కాలరాస్తుందన్నారు. సామాజిక భద్రత కోడ్, వృత్తి సంబంధిత రక్షణ, ఆరోగ్యం పని పరిస్థితుల కోడ్లు ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డులపై గొడ్డలి వేటు వేస్తుందన్నారు. తిరిగి 12 గంటల పని విధానాన్ని అమల్లోకి తెచ్చే ప్రయత్నాలు చేస్తుందన్నారు. అన్ని రంగాల్లో దోపిడీ మరింత పెరిగే విధంగా కార్పొరేట్లకు సహకరిస్తుందన్నారు. సుమారు 40 కోట్ల మంది సంఘటిత కార్మికులు ఈ లేబర్ కోట్లతో బానిసత్వంలోకి నెట్టబడుతున్నారన్నారు. ప్రభుత్వ స్కీం లోని కోటి మంది స్కీం వర్కర్లు ఉద్యోగ భద్రత కనీస వేతనానికి నోచుకునే పరిస్థితి లేదన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలోని కార్పొరేట్ అనుకూల కేంద్ర బిజెపి ప్రభుత్వం భరితేగించి ప్రజా కార్మిక వ్యతిరేక పరిపాలన సాగిస్తుందన్నారు. జాతీయ సహజ వనరులు ప్రభుత్వ రంగ సంస్థలను కారు చవుకగా స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు అమ్మేస్తుందన్నారు. డిజిల్, పెట్రోల్, వంటగ్యాస్ ఇతర నిత్యవసర సరుకుల ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నదన్నారు. వ్యవసాయ రంగానికి ఆహార ఉత్పత్తులకు సబ్సిడీలు భారీగా కోతలు విధించి జరుగుతున్న ప్రజా ఉద్యమాలపై, నిరుద్యోగం అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ లాంటి సమస్యలను కేంద్ర ప్రభుత్వం గాలికి వదిలేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కనడ లో భాగంగా సింగరేణి 61 బ్లాక్ లను ప్రైవేటు సంస్థలకు కట్ట బెట్టే ప్రయత్నం వేగంగా చేస్తుందన్నారు. సింగరేణి శ్రావణపల్లి బ్లాక్ ను వేసి సింగరేణి ప్రభుత్వ సంస్థను పాల్గొనేటట్టు చేస్తుందన్నారు. వెంటనే కార్మిక రైతు ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను సవరించాలన్నారు. నిలుపుదల చేసి సింగరేణికి నేరుగా గనులు కేటాయించాలన్నారు. 26,000 పెన్షన్ 10000 అన్ని రంగాల కార్మికులకు చెల్లించాలన్నారు.ఉద్యోగ భద్రత పెన్షన్ ఎస్ ఐ స్కీమ్ అలాంటివి కార్మికులకు వర్తింపజేయాలన్నారు. ఈ కేంద్ర బీజేపీ వినాశకర చర్యలు అన్నిటికి కార్మిక వర్గం రైతులు ఐక్యంగా ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ నేపథ్యంలో కిట్ ఇండియా పోరాట స్ఫూర్తితో ఆగస్టు 9 నుంచి 14 వరకు అర్ధరాత్రి జన జాగరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఇందులో కార్మిక రైతు వ్యవసాయ కార్మిక ఇతర ప్రజాసంఘాలన్ని భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమురయ్య సత్యం, షౌకత్,అజయ్ బాబు, సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

# బాలాజినగర్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవం

**ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకుడు కోట్యా నాయక్**

కోదాడ, వాస్తవ తెలంగాణ: ప్రపంచ ఆదివాసీ దివస్ సందర్భంగా ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల బాలాజినగర్ యందు విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యమాలతో అలరించారు.. గిరిజన సంప్రదాయాలను, కాపాడుకుంటూ కాలానికి అనుగుణంగా అభివృద్ధి వైపు అడుగులు వేయాలి అంటూ కోట్యా నాయక్ మాట్లాడినారు. కార్యక్రమంలో వంగపల్లి. పద్మ, వెంకటరెడ్డి, ఉపాధ్యాయ బృందం, మరియు వసతిగృహ సిబ్బంది పాల్గొన్నారు అని.. నాగజ్యోతి,



వసతిగృహ సంక్షేమ అధికారి తెలియచేసారు.

# యర్రవరం సొసైటీలో గోల్మాల్ అనే వార్త ఈనెల 4వ తేదీన ప్రచురితమైనది వార్తకు స్పందించిన అధికారులు



వాస్తవ తెలంగాణ కోదాడ: మండల పరిధిలోని యర్రవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా సహకార సంఘ పరిధిలో సుమారు 66 మంది రైతులకు రుణాలు మాఫీ కాకపోవడంతో ఈనెల 7వ తేదీన డిసిఓ పద్మ సహకార సంఘానికి 66 మంది పేర్లు సాఫ్ట్వేర్ నందు నమోదు చేయకుండా నిర్లక్ష్యం వహించిన కంప్యూటర్ ఆపరేటర్, సంఘ కార్యదర్శి పై కామశిక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా అసిస్టెంట్ రిజిస్టర్ కృష్ణకు, చైర్మన్ కు ఆదేశాలు జారీ చేశారు.డి సి ఓ పద్మ ఆదేశానుసారం యర్రవరం గ్రామ సహకార సంఘం లో చైర్మన్ నలజాలా శ్రీనివాసరావు సంఘ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా అసిస్టెంట్ రిజిస్టర్ కృష్ణ పాల్గొన్నారు. సంఘ సభ్యులపై కార్యదర్శి పరుష పదజాలంతో దూషించాడని, ఈనెల 30వ తేదీ వరకు 66 మంది రైతులందరికి రుణమాఫీ జరిగే విధంగా చేస్తానని తీర్మానంకు అడ్డుపడ్డాడని , అయినా కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఈనెల 30వ తేదీ వరకు 66 మంది రైతులందరికీ రుణమాఫీ జరిగే విధంగా చూడాలి అని లేనిచో ఇద్దరిని విధులనుంచి తొలగిస్తామని కమిటీ సభ్యులు అందరూ కలిసి తీర్మానం చేశారు. అనంతరం జిల్లా అసిస్టెంట్ రిజిస్టర్ కృష్ణ మాట్లాడుతూ సహకార సంఘ సభ్యులు ఏ విధంగా అయితే తీర్మానం చేస్తారో దానిని పై అధికారుల దృష్టికి తీసుకుని వెళతానని తెలిపారు. వారి వెంట డైరెక్టర్లు, సహకార సంఘ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

పటాన్చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్: సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని డివిజన్ మండలాలకు చెందిన 271 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల ద్వారా మంజూరైన రెండు కోట్ల 71 లక్షల విలువైన చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే జిఎంఆర్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఎమ్మార్వోలు రంగారావు, సంగ్రామ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి

**–జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

వాస్తవం తెలంగాణ న్యూస్ మెదక్ ప్రతినిధి ఆంజనేయులు: స్థానిక కలెక్టర్ కార్యాలయంలో ని సమావేశ మందిరంలో శుక్రవారం స్థానిక ఎన్నికల సన్నద్ధం పై జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం స్థానిక ఎన్నికల కు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం నిబంధనలను తప్పకుండా పాటిస్తూ సన్నద్ధం కావాలన్నారు. నూతన వార్డుల ఏర్పాటు, వార్డుల విభజన, జనాభా, లింగ నిష్పత్తి ప్రాతిపదికన రికార్డు చేయాలన్నారు. రిజర్వేషన్ల అంశం ప్రభుత్వ పరిధిలో ఉన్నందున , తదుపరి ప్రభుత్వ ఆదేశాలు వచ్చేంతవరకు గ్రామా ,మండల స్థాయిలో సమాచారాన్ని క్రోడీకరించుకోవాలని




సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, ఎంపీ ఓలు, ఎంపీడీవోలు, ఆపరేటర్లు, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కాలనీ రేణుక ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు



జిన్నారం,వాస్తవ తెలంగాణ న్యూస్: జిన్నారం మండలం బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని బిసి కాలనీలో నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఆలయం, పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల్లో శుక్రవారం రాష్ట్ర కార్మిక నాయకులు వరప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దయతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, నాయకులు వరప్రసాద్ రెడ్డి, ప్రత్యూష ప్రవీణ్ రెడ్డిలను ఘనంగా సన్మానించారు.

# కె.యం.ప్రతాప్ ను కలిసిన నూతన నాయి బ్రాహ్మణ సేవా సభ్యులు

కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు :శ్రీ



సాయి నాయి బ్రాహ్మణ సేవా సంఘం కుత్బుల్లాపూర్ వార్డ్ – 1, నూతన కార్యవర్గాన్ని సభ్యులు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కె.యం.ప్రతాప్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ, ఐక్యమత్యంగా సభ్యులంతా కలిసి ఉండాలన్నారు, తమ తమ సెలూన్ షాపులను సజావుగా నడుపుకోవాలన్నారు, మీరు ఏర్పాటు చేసుకున్నటువంటి హద్దులను అతిక్రమించవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులు,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షులు గడిల వెంకటేష్ నాయ, చైర్మన్ ఇవి. నారాయణ నాయి, అధ్యక్షులు ఎం. సాయినాయి, ప్రధాన కార్యదర్శి వి. రమేష్ నాయి, కోశాధికారి నరేష్ నాయి, కార్యనిర్వాహక అధ్యక్షులు కె.రవి నాయి, సంయుక్త కార్యదర్శి ఎం.శ్రీను నాయి, కె.వెంకటయ్య నాయి, ఉపాధ్యక్షులు ఎస్.పవన్ కుమార్ నాయి, సలహాదారులు కాశయ్య నాయి,నాగయ్య నాయి,కృష్ణనాయి తదితరులు పాల్గొన్నారు.

# దూలపల్లి లో పచ్చదనం - స్వచ్ఛదనం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కొంపల్లి మున్సిపాలిటీ పరిధి, దూలపల్లి 14 వ వార్డులో కాంగ్రెస్ నాయకులు శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పచ్చదనం – స్వచ్ఛదనం కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నేత కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని, స్థానికులతో కలిసి మొక్కలు నాటారు. పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ శ్రీహరి , మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్ , నాయకులు గడ్డం ప్రసాద్ , సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794